# పరమానందయ్య శిష్యులు

చంద్రగ్రహణం పడుతూంది. చంద్రుడిలో మొర్రి ఏర్పడుతూన్నకొద్దీ ప్రపంచ మంతా కాటుకరంగు పూసుకుంటూంది.

అదే సమయం — కొందరు మహానుభావులకు బుద్ధి చెదిరిపోయి, పిచ్చి ఎత్తడానికి!

గిండీ స్టేషన్లో రైలు ఆగింది. ఆరుగురు సోల్జర్లు దిగి, టిక్కట్లిచ్చి, స్టేషను అవతలకు వెళ్ళేరు.

'సార్, సార్' అంటూ రిక్షావాళ్ళు వాళ్ళను చుట్టుముట్టేరు.

ఆరుగురు సోల్జర్లు!

ఆ రిక్షావాళ్ళ నందర్నీ పొమ్మని, ఒక్కడ్నే వుండమన్నారు —

'ఎంతమంది ఎక్కుతారు?' అన్నాడు ఆ రిక్షావాడు ప్రాణాలు బిగబట్టి.

'ఆరుగురం ఎక్కుతాం - తీసికెళ్ళు' అన్నారు ఆ యోధులు.

'మీ కో సలాం!' అని ఆ రిక్షావాడు అక్కడనుంచి పోతున్నాడు, ప్రాణాలు దక్కించుకుందుకని.

ఆపారు వాడిని, ఆ సోల్జర్లు.

వాడికి ముచ్చెమట్లు పోశాయి.

ఆరుగురూ కలిసి వాడిని రిక్షాలో కూలవేశారు —

ఏం జరుగుతుందో అని కళ్ళు వప్పగించి చూస్తున్నాడు వాడు —

ఆ ఆరుగురూ యోధులూ ఆ రిక్షాను యీడవడం ప్రారంభించారు?

రిక్షావాడు నవ్వుతున్నాడు!!

చంద్రుడిలో మొర్రి పూర్తిగా ఏర్పడింది!!!

---

యం. యస్. మూర్తి